సాయి సూర్య
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి
శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు : 4



2లో

## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

# తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి



**రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం**

**తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజసంస్థ**



హైదరాబాద్, **సాయి సూర్య** , పెట్టుబడుల వేటలో దావోస్‌లో సిఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందు కొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు.

రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది.

రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది. దీంతో కొత్తగా 17వేల ఉద్యోగాలు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.దావోస్ వేదికగా తెలంగాణలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో 300 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది.

మిగతా 2లో

## ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల గురించి కాదు...!




- ఐదుతరాల ఉజ్వల భవిష్యత్తు గురించిలి

-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

వివరాలు 2లో



4లో

## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు

పరస్పర దాడులపై పిసిసి ఆగ్రహం

విచారణకు ఆదేశించిన మహేశ్ కుమార్ గౌడ్

# రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## డిఎస్పి శివరామ్ రెడ్డి



నల్గొండ జనవరి 23 (సూర్య టుడే): మద్యం సేవించి వాహనాలు నడపటం మూలంగా రోడ్డు ప్రమాదాలు అనేకం చోటు చేసుకుం టున్నాయని, మానవుడు తయారు చేసిన మందును తాగి భగవంతుడు ఇచ్చిన బతుకును బలిపెట్టవద్దని నల్గొండ డిఎస్పి శివరామ్ రెడ్డి వాహనదారులను కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా జరిగే దుష్ఫలితాలను తెలిపే అవగాహన కరపత్రాలను సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ముద్రించగా నల్లగొండ డిఎస్పీ కార్యాలయంలో గురువారం డిఎస్పీ శివరామ్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు.

సామాజిక స్పృహతో రోడ్డు ప్రమాదాల నిర్మూలనకై తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్న కాసాల వెంకట్ రెడ్డిని ఈ సందర్భంగా డిఎస్పి అభినం దించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ దూదిరాజు, సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు కర్నాటి శ్రీహరి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టుబడి

ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ ప్రెసిడెంట్ అహుజాతో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ఎంవోయూ చేసుకున్నారు. హైదరాబాద్‌లో రూ.4,500 కోట్ల పెట్టుబడులకు బ్లాక్‌స్టోన్ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ తెలంగాణలో రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మంత్రి శ్రీధర్ బాబుతో ఉర్సా క్లస్టర్స్ సీవోవో సతీశ్, సీఆర్వో ఎరిక్ వార్నర్ భేటీ అయ్యారు. ఈ సంస్థ హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మైత్రా గ్రూప్ డైరెక్టర్ గిరీశ్ గెల్లి భేటీ అయ్యారు. రూ.7వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి మైత్రా గ్రూప్ ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్, మాడ్యూల్స్ యూనిట్ ఏర్పాటుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మరో 6.9 గి.వా. సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. మైత్రా ఎనర్జీ ప్రాజెక్టులతో సుమారు 2,500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

# విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం




నాంపల్లి జనవరి,23( సూర్య టుడే)లిక్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి పెంపొందిస్తాయని టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లకొండ రమేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని మెల్లవాయి గ్రామములో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ముగిసాయి.

ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా ఎవర్ గ్రీన్ టీం, ద్వితీయ విజేత మెల్లవాయి టీమ్, తృతీయ విజేతగా పసునూరు టీమ్ విజేతలుగా నిలిచాయి. మొదటి బహుమతి రూ. 50వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు విజేతలకు టోర్నమెంటు దాతలు నగదు బహుమతి , షీల్డ్స్ ,మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలు ఆత్మస్థైర్యం నింపుతాయని, మానసిక ప్రశాంతతను, పొందవచ్చుని, స్నేహ సంబంధాలు కలుగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దాత వడ్లకొండ రమేష్ యాదవ్, ద్వితీయ బహుమతి దాత పల్సా నరసింహ గౌడ్, చేపూరి సీతారాములు, తృతీయ బహుమతి దాతలు పల్స సైదులు, టోర్న మెంట్ ఆర్గనైజర్స్, క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

---

# హస్తినాపురంలోని అరుణ హాస్పిటల్ ఆధ్వర్యంలో కళాకారులకు క్రికెట్ పోటీలు...

## -సమాజాన్ని మేల్కొల్పే వాళ్లే డప్పు కళాకారులు
## - యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్.
## -విజేతలకు బహుమతులను అందజేసిన సంతోష్ యాదవ్



మర్రిగూడ,సూర్య టుడే న్యూస్ :సమాజాన్ని మేల్కొలిపే వారే డప్పు కళాకారులని.. టెక్నాలజీ లేని కాలంలో జర్నలిస్టుల పాత్ర పోషించింది డప్పు కళాకారులేనని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిలో మంతన్ గౌరెల్లి, మొండి గౌరెల్లి, యరగండ్లపల్లి గ్రామాలకు చెందిన డప్పు కళాకారులకు హస్తినాపురం లోని

అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్- మేనేజింగ్ డైరెక్టర్ బట్టు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన జట్టులకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి గెలుపొందిన తాండ్ర అంబేద్కర్ టీమ్ (మొండి గౌరెల్లి), ద్వితీయ బహుమతి గెలుపొందిన అందుగుల శ్రీనివాస్ టీమ్ (యరగండ్లపల్లి), తృతీయ బహుమతి గెలుపొందిన కాటిక శంకర్ టీమ్ (మంతన్ గౌరెల్లి) లకు సంతోష్ యాదవ్ బహుమతులను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు యువకులు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు,
విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. డప్పు కళాకారులకు క్రికెట్ పోటీలను నిర్వహించిన అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ ను, యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు

కార్యక్రమంలో టోర్నమెంట్ మాస్టర్లు తాండ్ర అంబేద్కర్, అందుగుల శ్రీనివాస్, కాటిక శంకర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ నుంచి రాజకీయ విమర్శలు బంద్

అభివృద్ధి గురించే మాట్లాడుతానన్న బండి



కరీంనగర్,జనవరి 23 : ఇప్పటినుంచి కరీంనగర్‌లో రాజకీయ విమర్శులు చేయనని అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన నిర్ణయం ప్రకటించారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధి, మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌కు ధీటుగా కరీంనగర్ ను?అభివృద్ధి చేస్తామన్నారు. ' స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటున్నం. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్త . రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటాం.' అని బండి సంజయ్? అన్నారు.

## హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు

26 నుంచి నాలుగు పథకాలు అమలు చేసి తీరుతాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



సూర్యాపేట,జనవరి 23 జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీని నిలబెటుటకోవడంలో వెనక్కి తగ్గమని అన్నారు. బిఆర్ఎస్ లాగా మాయమాటలు తమకు రావని కూడా అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానీ వారు ఆందోళన చెందొద్దని.. రేషన్ కార్డు జారీ నిరంతర పక్రియ క్లారిటీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతోందని హామీ ఇచ్చారు. జనవరి 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నాలుగు పథకాలను అమలు చేసి తీరుతామని.. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ దద్దమ్మలు ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి గందరగోళానికి గురి కావొద్దని ప్రజలకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం నేను, నా సతీమణి పద్మావతి నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు.

# పక్కా ప్రణాళికతో అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

## పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య.



చింతపల్లి, సూర్య టుడే ప్రతినిధి జనవరి 23
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సఫలీకృతంగా అమలు చేసే దిశగా ప్రతి గ్రామంలో గ్రామ సభ సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. నేడు మన చింతపల్లి గ్రామంలో అధికారుల సమక్షంలో 11 గంటలకు గ్రామ సభ సమావేశం నిర్వహిస్తున్నారు. నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పథకాలను అందించే దిశగా కృషి చేస్తూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల అమలు కోసం ప్రజలతో మమేకం కావడానికి, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, వాస్తవ పరిస్థితులను గుర్తించడానికి ఇలాంటి గ్రామ సభలు ఉపయోగపడుతాయని,పథకాలకు లబ్దిదారుల ఎంపికలో రాజకీయాలకు తావులేకుండా దశలవారీగా ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అర్హులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ12 వేలు .సాగు యోగ్యమైన ప్రతి ఒక్క ఎకరానికి ఏడాదికీ 12,000 చొప్పున రైతు భరోసా జనవరి 26 వ తారీఖు నుండీ రైతుల ఖాతా లలో జమ చేయనున్నట్లు సమాచారం అన్నారు.

పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తారని తెలిపారు.

గతంలో రాష్ట్రంలో లక్షల కుటుంబాలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.ప్రతి పేద కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యత, వారికి ఉచిత విద్య, వైద్యం, ఇళ్లు, కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




చండూర్ జనవరి 23 (సూర్య టుడే):
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని "పరాక్రమ దివస్" సందర్భంగా భారతీయ జనతా పార్టీ చండూర్ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేతాజీ వీరోచిత పోరాటపటిమ, పరాక్రమాన్ని గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు బోస్ అని అన్నారు. "పిరికి మాటలు మాట్లాడకండి, వినకండి, ఎదుటివారికి నూరి పోయకండి, మీరు కూడా పిరికి వారవుతారు" అనే నేతాజీ మాటల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని దేశ సేవకు ఎప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, తడకమళ్ళ శ్రీధర్, సోమ శంకర్, భూతరాజు స్వామి, చెనగాని శేఖర్, కారింగు విజయ్, వేముల పవన్, సోమ రాజు, సంగెపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్
-ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ
-రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ
-సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్,జనవరి 23
తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

- ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ
-స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు
-త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966
-గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు



హైదరాబాద్,జనవరి23 తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశాశహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది.

అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మ్వెత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది.

# పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా

## రేషన్ కార్డులు ఇస్తామంటే అడ్డుకోవడమా

## బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



యాదగిరిగుట్టజనవరి 23: తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒక్క కార్డు కూడా ఇవ్వలేని వారు ఇవ్వాళ ప్రజల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్ల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు.

గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు.

దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

# ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల గురించి కాదు...!




చింతపల్లి, సూర్య టుడే ప్రతినిధి జనవరి 23చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు, కుర్మేడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు కార్యక్రమాల అమలుపై గ్రామస్థులతో చర్చించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు..గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు..ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇంటి పథకాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు..ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలను పటిష్ఠం చేయాలని తన ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు, వారి అవసరాలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం వింజమూరు గ్రామానికి చెందిన యాచారం హన్మంతు ఇటివల కాలంలో మరణించిన విషయం తెలుసుకొని గురువారం ఆయన దిశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అనంతరంమాల్ గ్రామంలో పోల రామేశ్వరమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీ మాస మంజుల భాస్కర్ ,హరి నాయక్,మాజి వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, రమేష్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.